క్లుప్తంగా

విత్తనకాయలు పంపిణీ

కేవీపల్లి : మండలంలోని సొరకాయలపేట, ఎం వీపల్లె రైతుభరోసా కేంద్రాలలో సబ్సిడీ వేరుశ నగ విత్తనకాయలు పంపిణీ చేశారు. సోమవారం సర్పంచ్ సుజాత, రత్నాకర్‌రెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీతో 30 కేజీల బ్యాగ్ 1773తో అందిస్తోం దని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సతీష్ రెడ్డి, రాస్ మల్లికార్జునరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, అమరనాథ, ఆర్‌బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విత్తన కాయల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం

పెద్దతిప్పసముద్రం : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ప్రభుత్వం అందజేసే రాయితీ వేరుశనగ విత్తన కాయల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వ్యవసాయ శాఖ వేగవంతం చేస్తోంది. మండలంలోని 15 రైతు భరోసా కేంద్రాల్లో 15 వేల బస్తాల కాయలు పం పిణీ కోసం నిల్వ ఉంచామని ఏఓ ప్రేమలత సోమవారం తెలిపారు. అయితే ఇప్పటి వరకు 13 వేల బస్తాల కాయలకు సంబంధించి రిజి స్ట్రేషన్ పూర్తయిందన్నారు. మిగిలిన రైతులు వారి ఆధార్, పట్టాదార్ పాసు పుస్తకంతో పాటు మొబైల్ తీసుకుని సమీపంలోని ఆర్‌బీకేలో నమోదు చేయాలని ఏఓ సూచించారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎర్రజేనుపల్లె గ్రామస్తులు

కేవీపల్లె : మండలంలోని కేవీపల్లె పంచాయతీ ఎర్రజేనుపల్లెకు రోడ్డు సౌకర్యం కల్పించి ఆదు కోవాలని ఆ గ్రామస్తులు కోరారు. సోమవారం ఎంపీడీవో లతీఫ్‌ఖాన్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లా డుతూ తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపో వడంతో అత్యవసర పరిస్థితిలో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడా నికి, వైద్య సేవలు పొందడానికి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం లో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం ఎస్ఐగా రామాంజినేయుడు



పెద్దమండ్యం : పెద్దమం డ్యం ఎస్ఐగా రామాంజి నేయుడు సోమవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని మదనపల్లె ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తుండగా ఇక్క డికి బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహి స్తున్న ఎస్ఐ వినోద్‌కుమార్ వైఎస్సార్ కడప జిల్లాలోని చక్రాయపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొంటానని ఎస్ఐ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్ష ణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

వైద్య విభాగం పనితీరుపై కలెక్టర్ ఆరా

రామసముద్రం : మండల కేంద్రంలోని ఎం పీడీఓ కార్యాలయంలో సోమవారం వైద్య విభాగంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ గిరీషా వైద్య విభాగం పనితీరుపై ఆరా తీశారు. ముఖ్యంగా గర్భిణులలో రక్తహీనత, బాలింతలు, వారి నమోదు, ఫ్యామిలీ డాక్టర్ పనితీరు, వారికి అం దుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో డాక్టర్ భార్గవి, ఏఎ న్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

తాగునీటిని అందించండి

కలకడ : ప్రభుత్వం గ్రామానికి ఏర్పాటు చేసిన స్కీం బోరులో ఉన్న తాగునీటిని గ్రామస్తులకు అందించాలని మండలంలోని దేవులపల్లె పం చాయతీ హరిజనవాడ గ్రామస్తులు ఎంపీపీ శ్రీదేవి, విద్యుత్‌శాఖ ఏఈ కి వినతిపత్రం అం దించారు. సోమవారం గ్రామం నుంచి మహి ళలు ఖాళీ బిందెలతో ప్రదర్శనగా వెళ్లి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామానికి చెందిన వ్యక్తి స్కీం బోరు విద్యుత్ సర్వీస్ లైన్ తొలగించి సమస్యను సృష్టిస్తున్నారని ఆరోపిం చారు. స్పందించిన ఎంపీపీ శ్రీదేవి వెంటనే సమస్య పరిష్కరించి నీటిని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఊరి పేరు మార్చాలని వినతి

తంబళ్లపల్లె : మండలంలోని మర్రిమాకులపల్లె పంచాయతీ అటవీప్రాంతంలో ఉన్న పడమటి పాలెం ఊరి పేరును రంగప్పనాయునిపాలెంగా మార్చాలని సర్పంచ్ కె.జ్యోతి సోమవారం మం డల సమావేశంలో ప్రతిపాదించారు. 15 ఏళ్ల క్రితం పడమటిపాలెంలో పూరిగుడిసెల్లో నివాస ముండేవారు. ఆ గ్రామానికి దారిసౌకర్యం లేక పోవడంతో ఆ ఊరు ఖాళీ చేసి మర్రిమాకులప ల్లెల్లో నివాసం ఉటున్నారు. ఆ గ్రామస్తుల పొలాలన్నీ పడమటిపాలెంలో ఉండటంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆ గ్రామానికి దారి సౌకర్యం కల్పిం చాలని కోరారు. ఇప్పుడు తిరిగి గ్రామంలో నివాసం ఉండేందుకు గ్రామస్తులు నిర్ణయించు కున్నారు. కనుక పడమటిపాలెంకు పేరు మార్చి రంగమ్మనాయునిపాలెంగా రికార్డు చేయాలని సర్పంచ్ కె.జ్యోతి పంచాయతీ తీర్మాణం చేసి తహసీల్దార్ భీమేశ్వరరావుకు సోమవారం విన తిపత్రం అందజేశారు.

సమస్యల పరిష్కారానికే ‘జగనన్నకు చెబుదాం’

ఆర్డీఓకు సమస్యలపై అర్జీలు



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళి

మదనపల్లె : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకో వాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి అన్నారు. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీక రించారు. తంబళ్లపల్లె శ్రీ శిద్దారెడ్డివీధి(సాలెవీధి)లోని చేదబావి కారణంగా మురుగుకాల్వలు నిండి రోడ్డుపై నీరు ప్రవహిస్తుండటంతో దారిన నడిచేందుకు ఇబ్బం దులు పడుతున్నామని గ్రామప్రజలు ఫిర్యాదు చేశారు. మదనపల్లె మండలం కొత్తవారిపల్లె-1, గుడి సివారిపల్లె సంఘమిత్రగ్రూపు ఆర్పీలు ఉమ, వరలక్ష్మ్మిలు మినిట్స్‌రికార్డులో తన సంతకాన్ని ఫోర్జరీ చేసి తన ఖాతాకు జమకావాల్సిన వైఎస్సార్ ఆసరా నగ దును నిలిపివేయించారని శంకరమ్మ ఫిర్యాదు చేసిం ది. రామసముద్రం మండలం ఆర్.నడింపల్లె పం చాయతీ ఎగువబొంపల్లెకు చెందిన వెంకటరమణ తన తండ్రి పేరుమీద ఉన్నటువంటి వ్యవసాయ సెటి ల్‌మెంట్ భూమిని ఎటువంటి రికార్డు లేకుండా వార సులకు కాదని రెవెన్యూ అధికారులు ఇతరులకు 1బీ మంజూరు చేశారని ఫిర్యాదు చేశాడు. రాష్ట్రప్రభుత్వం తన కూతురు షేక్‌ఆయిషాకు జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మ ఒడి, ఇతర పథకాల కింద జమచే సిన మొత్తం తాను సభ్యురాలుగా ఉన్న విజయలక్ష్మి డ్వాక్రాగ్రూపు ఖాతాకు జమకావడం, ఆ ఖాతా కొన్నే ళ్లుగా స్తబ్దుగా ఉండటంతో డబ్బులు తీసేందుకు వీలుకావడం లేదని పట్టణానికి చెందిన నవీదా ఫిర్యాదు చేసింది. ప్రభుత్వ పథకాలు తన యూని యన్ బ్యాంక్ ఖాతాకు జమచేసేలా మార్పుచేయాలని కోరింది. మున్సిపాలిటీలో జరిగిన స్పందన కార్యక్ర మంలో పట్టణంలోని ఆంజనేయస్వామిగుడి వీధిలో యాస్మిన్, ఆరీఫ్‌లు రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మిస్తున్నా రని, దానిని తొలగించాల్సిందిగా మున్సిపల్ చైర్‌ప ర్సన్ మనూజారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎం.ఎస్.ఆర్. థియేటర్ దారిలో జంతువధశాలకు సంబంధించిన వ్యర్థాలు, చెత్త బాహుదాకాలువలో వేస్తుండటంతో దుర్వాసన వస్తూ ఇబ్బందిగా ఉంటోందని, అర్ధరా త్రిపూట జంతువులను వధించడంతో స్థానికంగా నివాసం ఉంటున్న వారు ఇబ్బందులు పడాల్సి వస్తోం దని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు.

అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

ఎంపీపీ అనసూయమ్మ



మాట్లాడుతున్న ఎంపీపీ అనసూయమ్మ

తంబళ్లపల్లె : మండలంలో ప్రజాప్రతినిధులు, అధి కారులు, అభివృద్ధే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ అనసూయమ్మ కోరారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు హాలులో మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, అభివృద్ధి కార్యక్ర మాలు అనుకున్న సమయానికి పూర్తి చేయాల న్నారు. మండలంలో ప్రజాసమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పలు పంచాయతీల్లో నిత్యావ సర సరుకులు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని సర్పంచులు ఆరోపించారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ భీమేశ్వరరావు మాట్లా డుతూ ఎక్కడైనా నిత్యావసర సరుకులు ఇవ్వడం లేదని మా దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుం టామన్నారు. ఇకపై ప్రతినెలా నిత్యావసర సరు కులు సక్రమంగా పంపిణీ చేసేందుకు డీలర్లు, ఎండీ యూలపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావాల్సిన వేరుశనగ విత్త నకాయలు ఆర్బీకే కేంద్రాల్లో సిద్ధంగా ఉంచామని ఏవో రమణకుమార్ తెలిపారు మండలంలో అర్హులైన నిరుపేదలు ఉంటే పక్కా ఇళ్లు మంజూరు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని హౌసింగ్ డీఈ శ్రీహరి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్నిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు జమ్మాల్‌బాషా, వైస్ ఎంపీపీ కరీమ్, సింగల్‌విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, ఎంపీడీవో ఆనందకుమార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదాలబారిన పడకుండా జాగ్రత్త వహించాలి



చెరువుల వద్ద నీటిలోకి దిగకూడదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న ఎస్ఐ రామకృష్ణ

నిమ్మనపల్లె : వేసవి సెలవుల దృష్ట్యా పిల్లలు, విద్యా ర్థులు చెరువులు, కుంటల వద్దకు ఈతకు వెళ్లి ప్రమాదాల బారినపడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఎస్ఐ రామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని బహుదా ప్రాజెక్టు, పలుచెరువులు, కుంటల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఆయా చెరువులు, నీటికుంటల్లో లోతైన ప్రదే శాలు ఉన్నాయని, నీటిలోకి దిగడం, ఈత ఆడటం, తదితర చర్యలకు పాల్పడకూడదని హెచ్చరిస్తూ ప్రచార బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థులు, పిల్లలు ఉత్సాహం గా గడపటానికి, ఈతనేర్చుకోవడానికి చెరువులు, కుంటల వద్దకు వెళ్లి నీటిలో దిగి ప్రమాదాల బారినప డుతున్నారన్నారు. ఈ ప్రమాదాలపై ప్రజలకు అవగా హన కల్పించేందుకు చెరువులు,కుంటల వద్ద బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే వెంటనే సమాచారాన్ని పోలీసు లకు తెలపాలని కోరారు. ఆ మేరకుఅవగాహన కలి ్పస్తూ ఇంటింటికీ కరపత్రాలను జీఎంయస్‌కేల ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నంద, తదితరులు పాల్గొన్నారు.

30న క్యాంపస్ ఇంటర్వ్యూలు

మదనపల్లె సిటీ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలే జీలో చాతుర్య స్కిల్స్ ఆధ్వర్యంలో 30న క్యాం పస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా చేసిన విద్యార్థులు అర్హు లన్నారు. 18 నుంచి 27 సంవత్సరాల వయస్సు కలిగిన వారు పాల్గొనవచ్చునన్నారు. నెలకు జీతం రూ.13,020 ఇస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9393949461, 8886333705ను సంప్రదించాలని కోరారు.

8న తీర్థయాత్ర స్పెషల్ బస్సు

మదనపల్లె సిటీ: వేసవి సెలవులను పురస్కరిం చుకుని వచ్చే నెల 8న తీర్థయాత్ర స్పెషల్ బస్సును నడపనున్నట్లు ఆర్టీసీ వన్ డిపో మేనే జర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. మద నపల్లె నుంచి దేవుని కడప, ఒంటిమిట్ట, బ్రాహ్మంగారి మఠం, శ్రీశైలం, మహానంది, యాగంటి, అహోబిలంలను సందర్శించడం జరుగుతుందన్నారు. మరుసటి రోజు మదనపల్లెకు చేరుకుంటుందన్నారు. టిక్కెట్టు చార్జీ రూ.2000 చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు 7382875034, 7382875460, 7382876638ను సంప్రదించాలన్నారు.

ఎస్ఐ ముబిన్‌తాజ్ బాధ్యతల స్వీకరణ



కురబలకోట : కురబల కోట మండలం ముదివేడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎస్. ముబిన్‌తాజ్ సోమవారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టారు. సంద్యాల జిల్లా కొత్తపల్లె స్టేషన్ నుం చిఇక్కడికి బదిలీ అయిన విషయం తెలిసిందే. తొలి రోజు ఆమె పోలీసులతో మండల పరిస్థితులపై సమీక్షించారు. శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్, దిశ, ట్రాఫిక్, నేరాల నియం త్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానన్నారు. చట్టపర మైన వివిధ ప్రజా సమస్యలపై సత్వరం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

బీఎస్పీ జిల్లా కార్యదర్శిగా సహదేవ

మదనపల్లె : బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా కే.సహదేవ, మదనపల్లె అసెంబ్లీ అధ్యక్షుడిగా కురవంక రమ ణను నియమిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల గౌతమ్‌కుమార్ ఉత్తర్వులు అందజేశారు. సోమవారం స్థానిక బీఎస్పీ కార్యాలయంలో జరి గిన కార్యక్రమంలో బందెల గౌతమ్ మాట్లాడు తూ.. నూతనంగా పార్టీ పదవులు పొందిన సహదేవ, కురవంక రమణలు బీఎస్పీ బలోపేతా నికి కృషిచేస్తూ, కమిటీల నిర్మాణంతో పాటుగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సంద ర్భంగా సహదేవ, రమణలు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బందె లగౌతమ్‌కుమార్‌ను దుశ్శాలువతో సత్కరించారు.

కూలీలకు పనులు కల్పించాలి



కందకాల పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ

పెద్దమండ్యం : ఉపాధి హామీ ద్వారా కూలీలకు సకా లంలో పనులు కల్పించాలని జిల్లా డ్వామా పీడీ మద్ది లేటి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని పెద్ద మండ్యం, కలిచెర్ల గ్రామాలలో ఉపాధి పనులకు పీడీ పరిశీలించారు. కలిచెర్లలో గ్రామానికి సమీపంలో కం దకాల పనులను పరిశీలించి, కూలీల హాజరును తనిఖీ చేశారు. అలాగే పెద్దమండ్యం గ్రామంలో బురుజుకురవపల్లె కూలీలు మల్లాలమ్మ చెరువులో చేస్తున్న పూడిక తీత పనులను పరిశీలించారు. పనుల నిర్వహణ తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నీటినిలువ ఉండే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ నం దకుమార్‌రెడ్డి, ఏపీఓ మురళి, టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఘనంగా సయ్యద్ మస్తాన్ షా ఖాదరీ దర్గా ఉరుసు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మత పెద్దలు

రామసముద్రం : రామసముద్రం గాంధీనగర్ నందు హజ్రత్ మాస్సీర్ సయ్యద్ మస్తాన్ షాఖాదరిదర్గాలో సోమవారం గంధం ఊరేగింపు, ఉరుసు వైభవంగా నిర్వహించారు. కర్ణాటకకు చెందిన ప్రముఖ ఖవ్వాలీ గాయకుడు అంజద్‌చిష్టి, ముంబాయికి చెందినమొయి న్‌నాజ్ ఆధ్వర్యంలో ఖవ్వాలీ నిర్వహించారు. కర్ణాటక, తమిళనాడు నుంచి మతపెద్దలు, ముస్లిం సోదరులు హాజరయ్యారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, హజరత్ మాస్సీర్ సయ్యద్ బృహన్ షాఖాదరీ, సయ్య ద్‌షాఖాదర్, ఇర్ఫాన్ ఖాదరీ, ఇంతియాజ్, హర్షద్, అస్లాంషా, గఫార్‌షా పాల్గొన్నారు.

మాలలను విస్మరించిన చంద్రబాబు



మాట్లాడుతున్న యమలా సుదర్శనం

మదనపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడు కార్యక్ర మంలో మాలలను విస్మరించి బీసీలు, మాదిగలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం శోచనీ యమని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసి డెంట్ యమలా సుదర్శనం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక మాలమహానాడు కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 33 శాతం ఉన్న మాలల గురించి మాట మాత్రానికై నా ప్రస్తావించకుండా, ఇతరులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కార్యక్రమాలు ఇస్తానని చంద్రబాబు పేర్కొ నడం బాధాకరమన్నారు. చంద్రబాబు దుర్బుద్ధి తెలుసుకునే 2014 ఎన్నికల్లో మాలమహానాడు ఆధ్వ ర్యంలో మాలల పంతం-చంద్రబాబు అంతం కార్య క్రమాన్ని రాష్ట్రంలో నిర్వహించామన్నారు. చంద్రబా బునాయుడు ఎప్పటిలాగే మాలలను కించపరుస్తూ, తక్కువ చేసి చూస్తే 2024లో టీడీపీని ఓడించే దిశగా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.


విద్యా కానుక కిట్లు సిద్ధం



బ్యాగుల నాణ్యతను పరిశీలిస్తున్న ఎంఈఓ

ములకలచెరువు : మండలంలోని ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు అందజేసే జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ సిద్ధంగా ఉన్నాయని ఎంఈఓ వెంక ట్రమణ సోమవారం తెలిపారు. ఇప్పటి వరకు మొదటి విడతలో 3,815 మంది విద్యార్థులకు అవసరమైన కిట్లను ఎంఆర్‌సీలో భద్ర పరిచామ న్నారు. పూర్తి స్థాయిలో కిట్లు మంజూరు కాగానే ఈ విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ఆయా పాఠశాలలకు కిట్లను అందజేస్తామని ఎంఈఓ తెలి యజేశారు. అనంతరం ఎంఈఓ మంజూరైన బ్యాగుల నాణ్యతను పరిశీలించారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం



ఉద్యోగుల సమస్యలపై పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏపీజేఏసీ నాయకులు

కలకడ : కార్మికులు, ఉద్యోగ సంఘాల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని ఎంప్లాయీస్ అసోషియేషన్ ఏపీజేఏసీ జిల్లా కార్యదర్శి జయ రామయ్య అన్నారు. సోమవారం కలకడ ఎంపీడీఓ కార్యాలయం ముందు సమస్యలతో కూడిన పోస్టర్ ఆవిష్కరించారు. ఉద్యోగులంతా ఏకంకావాలని, సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణ, 1వ తేదీన జీతాల చెల్లింపు, పదవి విరమణ రోజునే ప్రభుత్వ ప్రయోజనాలు మంజూరు వంటివి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు వాణి, అంజనాదేవి, భాగ్యమ్మ, లక్ష్మి, తది తరులు పాల్గొన్నారు.

‘టీడీపీ బూటకపు హామీలను నమ్మే పరిస్థితి లేదు’

కలికిరి : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించిన బూటకపు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కన్వీనర్ రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత 2014 ఎన్నికలలో అమలుకు అలివికాని హామీలిచ్చి గద్దెనెక్కిన తరువాత మ్యానిఫెస్టోను ప్రజలకు కనపడకుండా తొలగిం చిన విషయం ప్రజలు ఇప్పటికీ మరువలేదని, మళ్ళీ ప్రజలను మభ్యపెట్టడానికి ఇప్పటి నుంచే హామీలను గుప్పించడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. 2019 ఎన్నికలలో ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టోను తూచ తప్పకుండా హామీ చేసి ప్రజల మన్ననలు పొందిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని, మరోసారి ప్రజల ప్రభుత్వం ఏర్పడాలంటే ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని కోరారు.

స్విమ్స్ పింక్ బస్ ద్వారా ఉచిత వైద్య సేవలు



శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మహిళలు

రామసముద్రం : తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రి ఆధ్వర్యం మూగ వాడిలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. శిబిరాన్ని సిం గిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి అభ్యర్థన మేరకు చెంబకూ రుకు చెందిన నాగరాజస్వామి, వారి కుటుంబ సభ్యులు సహాయ సహకారాలతో నిర్వహించారు. సర్పంచ్ రత్నమ్మ, ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీ టీసీ రామచంద్రారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లీలాలు జ్యోతిని వెలిగించి శిబిరాన్ని ప్రారంభిం చారు. ప్రత్యేకించి మహిళల కోసం 141వ పింక్ బస్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్యం కోసం పింక్ బస్సు క్యాంపును ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. మహిళల్లో కేన్సర్ వ్యాధిని మొదట దశలో గుర్తించడం తో నివారణ సాధ్యమని స్విమ్స్‌లో అన్ని రకాల కేన్స ర్లకు మెడికల్, సర్జికల్, పాప్సీయర్, నోటి పరీక్షలు, అల్ట్రాసౌండ్, అత్యాధునిక వ్యాధి నిర్ధారిత పరికర ముల ద్వారా పరీక్షలు నిర్వహించారు. 103 మంది మహిళలకు కేన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శైలజారెడ్డి, వైస్ సర్పంచ్ రాధాకృష్ణ, మండల కన్వీనర్ బి.భాస్క ర్‌గౌడ్, కన్వీనర్ బి.నందకిషోర్, డాక్టర్ ఎ.భార్గవి, స్విమ్స్ వైద్యులు అలేఖ్య, హర్షప్రియ, హర్షిత, హరి, జయరత్న,మల్లిక, చందన, షాబీ, మేఘన, ఎవి.చైత న్యభాను తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి



పనులు పరిశీలిస్తున్న డీఈ పి. భాస్కర్

పీలేరు రూరల్ : పీలేరు నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ భవనాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డీఈ పి. భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని ముదుపుల వేముల వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 81 గ్రామ సచివా లయాలకు గానూ 50 భవనాలు పూర్తి అయినట్లు తెలిపారు. అలాగే ఆర్‌బీకేలు 73కు గానూ 40 భవ నాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ 56కు గానూ 21 పూర్తి అయినట్లు తెలిపారు. మిగిలినవి సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. బకాయిలు రూ. 6 కోట్లకు గానూ రూ. 3 కోట్లు బిల్లులు చెల్లించినట్లు తెలిపారు. త్వరలో పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లిస్తామని చెప్పారు.

స్పందన సమస్యలు సత్వరం పరిష్కరించాలి



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ధనుంజయులు

పీలేరు : స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని తహసీల్దార్ కె. ధనుంజయులు తెలిపారు. సోమవారం స్థానిక తహసీ ల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పంద నలో హౌసింగ్, భూ సమస్యలు, రేషన్‌కార్డు కొరకు, ఇతర సమస్యలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఎప్ప టికప్పుడు సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బందిలేకుండా కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో డీటీలు ప్రదీప్, సుబ్రమ ణ్య, ఆర్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

గంగమ్మ జాతర నిర్వహించాలని భక్తుల నిరసన



నిరసన తెలుపుతున్న మహిళా భక్తులు

మదనపల్లె : కోర్టులో గంగమ్మ దేవస్థానం జాతర ఉత్సవాన్ని నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా మహిళా భక్తులు ఆలయం వద్ద నిరసన తెలిపారు. సోమవారం మదనపల్లె-బెంగ ళూరు రోడ్డులోని కోర్టులో గంగమ్మ దేవస్థానం వద్దకు చేరుకున్న మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర నిర్వహణపై కమిటీ సభ్యులు మార్పూరి శశిధరరావు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ భవానీప్రసాద్‌తో చర్చించారు. జాతర నిర్వహణపై ఇప్పటివరకు ఆలయ కమిటీ సభ్యులు ప్రకటన చేయకపోవడంపై నిరసన తెలిపారు. ప్రతి ఏడాది మేనెలలో నిర్వహిస్తున్న జాతరను నిర్వహిం చకపోతే పట్టణానికి అరిష్టం కలుగుతుందన్న భావన ప్రజలందరికీ కలుగుతోందన్నారు. అమ్మవారి జాతర జరిపేందుకు ఆలయ కమిటీ సభ్యులకు ఏవేని ఇబ్బందులు ఉంటే, తమకు అనుమతిస్తే తామే సొంతంగా జాతర జరుపుకుంటామన్నారు. అనంతరం మహిళా భక్తులు జాతర నిర్వహణపై జడ్జిని కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

తంబళ్లపల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- వలంటీర్ వ్యవస్థతో పథకాలు లబ్ధిదారుల ఇంటి వద్దకే
- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



రైతులకు స్ప్రేయర్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దమండ్యం : రాష్ట్రంలోనే తంబళ్లపల్లె నియోజకవ ర్గాన్ని ఆదర్శంవతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం వాటర్‌షెడ్ ద్వారా రైతులకు రాయితీపై వచ్చిన వ్యవసాయ పరి కరాల పంపిణీ, వలంటీర్‌లకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధారణ ఎన్నికలలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీ ఇచ్చిన తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. పెద్దమండ్యం మండలం లోని ప్రతి పల్లెకు సిమెంటురోడ్లు, తారు రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు, రైతులకు సేవ చేయడంలో ముందున్నట్లు తెలిపారు. పెద్దమండ్యం మండలంలో రెండు మైక్రో వాటర్‌షెడ్ ప్రాజెక్టుల పరిధిలో ఏడు పంచాయతీ లలో రూ1. 63 కోట్లు ఖర్చుతో రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. 200 మంది రైతులకు పీవీసీ పైపులు, 620 మందికి టార్పాలిన్ పట్టలు, 91 మందికి చాఫ్‌కట్టర్‌లు, ఏడు గురు రైతులకు ఆయిల్ ఇంజిన్‌లు, 68 మంది రైతులకు స్ప్రేయర్‌లు, టమాటా రైతులకు క్రేట్‌లు ఎమ్మెల్యే అందజేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 90 శాతం, ఇతర వర్గాలకు చెందిన రైతు లకు 80 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలను అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేర్చుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకా లను అందించాలనే లక్ష్యంగా వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు తెలిపారు.

చంద్రబాబు ప్రజలను మోసం చేసేందుకే..

నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని ప్రజలకు, రైతుల కోసం చేపడుతున్న ప్రాజెక్టును కోర్టుల ద్వారా బాబు అడ్డుకుంటున్నారని ఆరోపిం చారు. బాబు పరిపాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. దివంగత ఎన్‌టీఆర్ పేరు చెప్పకుండా పార్టీ పెట్టుకొని బాబు కాని, కుమారుడు లోకేష్ కాని గెలిచే సత్తా ఉందా అని సవాల్ విసిరారు. బాబు లేదా లోకేష్‌కు దమ్ముంటే తంబళ్లపల్లె, పుంగనూరుల్లో తమపై పోటీకి రావాలని సవాల్ విసిరారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను గుర్తుపెట్టుకొని మహానాడు పేరుతో మేనిఫెస్టో ప్రకటించి మరొకసారి ప్రజలను మోసం చేయాలని చూస్తే ప్రజలను నిన్ను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చావో ప్రజలకు తెలుస న్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ మద్దిలేటి, ఏపీడీలు నందకుమార్‌రెడ్డి, లక్ష్మీనరసయ్య, ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జెడ్పీటీసీ బుక్కే పీరమ్మ, ఎం డీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, మాజీ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు మొలక బయ్యారెడ్డి, సోదన పల్లె బాషా, కంటి విశ్వనాథరెడ్డి, విశ్వనాథ, పీరాన్ బి, జయమ్మ, భారతి, విజయకుమారి, ఎంపీటీసీ జయరాం, కో-ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలితది తరులు పాల్గొన్నారు.